

# కోరిక

—కొకొని కమల

ఆదియ్యకు అరవై ఏళ్ళు.

గుడిసె ముందు అరుగు మీద చతికిలపడి కూర్చున్నాడు.

ఎండ కరకర మీదికి వస్తోంది.

సమయం పొద్దున ఎనిమిది కావస్తోంది. గుడిసె ముందు గడ్డివాము ప్రక్కన కోళ్ళు "కొక్కొరొకో" అంటూ నూకలు ఏరుకు తింటున్నాయి.

ఆ కోళ్ళ మధ్య మహరాజులా తిరుగుతున్న నల్లకోడి పెట్టమీద ఆదియ్య దృష్టి నిలిచింది.

ఆ నల్ల కోడి ఎటుపోతే అటే ఆదియ్య చూపులు జరుగుతున్నాయి.

ఆదియ్య నోట్లోంచి నీళ్ళు ఊటగా వస్తున్నాయి. దాని మాంసం రుచి అంచనా వేస్తుంటే కడుపులో ఆకలి కరకరమంటూంది.

పెండ్లాం చచ్చిపోయాక ఇంటి పెత్తనం కోడలు దయ్యింది. కోడలు మంగమ్మ గయ్యాళిగంప. కొడుకు రాములుకి తండ్రి మీద గంపెడంత ప్రేముంది. కాని పెండ్లాం మాట వింటాడు. దాని నోటికి ఎదురాడితే వాడికి బతుకు మీద చేవ చస్తుంది. వాడికి బతకాలన్న కోరిక కూడా ఉంది. అందుకే నోరెత్తడు.

ఆదియ్య నిన్న మొన్నటి దాకా పొలం పన్లకి పొయ్యేవాడు. కానీ ఈ మధ్య రోగం వచ్చింది. నడుం నొప్పి, వెన్ను నొప్పి అప్పట్నించి ఇంటిపట్టునే ఉంటున్నాడు. ఆదియ్య సంపాదించినన్నాళ్ళు కోడలు బాగానే చూసింది. కానీ ఆదియ్య ఇంటిపట్టున సంపాదన లేకుండా పడి ఉన్నప్పట్నుంచి కోడలు మంగమ్మ దాష్టీకం మొదలయ్యింది. కడుపు నిండా తిండి పెట్టదు. మాంసం, కూరలు అసలే పెట్టదు. 'అరక్క బేదులు పట్టుకుంటే చాకిరీ ఎవురు చెయ్యాలి నేనేగా !'అంటుంది. "రోగాలకి డబ్బు ఏడ నుంచి తేవాలి? నువ్వు సంపాదించింది ఏమన్నా ఉందా ?" అని నిలదీస్తుంది. పండగలకి పబ్బాలకు "కూర" చేసినా ఆదియ్యకి గరిట విదిలించదు. నోరు తెరిచి అడిగినా వెయ్యి శాపాలు పెడుతుంది. ఆదియ్యకి నల్లకోడి కూర తినాలని చాలా మనసైంది. కానీ యెవర్ని అడగాలి ?

కోడల్నే గదా ? కానీ కోడల్ని అడిగేటట్టుందా ? కొడుకు వాజమ్మ.

ఆదియ్య గభాల్న అరుగు మీంచి చెయ్యి చాచి నల్ల కోడిని ఒడుపుగా మెడ దగ్గర దొరకపుచ్చుకున్నాడు. అది బెదిరి కొక్కొకో అంటుంటే దాన్ని రెక్కలు దువ్వడం మొదలెట్టాడు. కోడి బాగా బలిసింది. కిలో మాంసం ఉంటుంది అనిపిస్తోంది. బాగా మసాలా వేసి ఉడికించి వండిపెడితే శేరు అన్నంలో ఆ కోడి మొత్తం తినేలా ఉంది ఆదియ్య ఆకలి.

అంతగా మనసు పోతూంది ఆ కూరమీద.

కొక్కొరొకో... ఆలోచనల్లో పడి కోడి మెడ దగ్గర గట్టిగా నొక్కాడో ఏమో అది అతన్ని విడిపించుకుంటోంది.

ఆ కోడి అరుపు విని గోలెం దగ్గర చట్రకడుగుతున్న మంగమ్మ గొంతు తెరిచింది. "ఎవురది ? ఆ కోడిని పట్టుకున్నది ?" ఆదియ్య గభాలున చేతిలో కోడిని విడిచాడు. "ఎవుడూ లేదు లే —మంగమ్మ నేనీడనే కూకున్నా" అన్నాడు.

* * *

మధ్యాహ్నం పన్నెండవుతుంది. తిని అరుగువార నులక మంచంలో పడుకుని చుట్ట కాలుస్తున్నాడు ఆదియ్య. దూరం నుంచి రాజన్న రావడం కనిపించింది. రాజన్నది మంగమ్మ పుట్టిన ఊరే. ఏదో పని మీద ఈ ఊరుకు వస్తూ ఉంటాడు. మంగమ్మ పుట్టింటి కబురేవన్నా ఉంటే చెప్పిపోతాడు.

దూరంగా రాజన్నని చూసి ఆదియ్య లోనికి కేకపెట్టాడు. "మంగమ్మా మీ ఊరి మడిసి వత్తన్నాడే..."

మంగమ్మ ఛంగున బయటికి వచ్చింది. చింకిచాటలా ముఖం చేసుకుని "ఏంది రాజన్న బాబయి. మా యమ్మ ఏవన్నా సెప్పమందా?" అంది.

"అవునే అమ్మాయి. రేపు సాయంత్రం నీ తమ్ముడికి పక్క ఊరిలో పెండ్లి సూపులంట. నిన్ను రేపు సీకటితోనే రమ్మని చెప్పింది" అన్నాడు. ఆ మాట చెప్పి వెళ్ళిపొయ్యాడు.

ఆ రాత్రి ఆదియ్య కొడుకు రాములు పొలం నుంచి రాగానే మంగమ్మ మగనికి విషయం చెప్పింది.

"అట్లనా అయితే రిక్షా సాయిలుకి చెప్పి వస్తా. రేపు చీకటితో రమ్మని. మళ్ళీ ఏడనన్నా బేరం కుదుర్చుకుంటడు" అంటూ రాములు మళ్ళీ వెళ్ళి రిక్షా సాయిలుకి చెప్పి ఇంటికి వచ్చాడు.

ఆ రాత్రి మంగమ్మ మగనికి చాలా ప్రేమగా దగ్గరుండి అన్నం వడ్డించింది. మంగమ్మ పుట్టింటికి వెడితే రెండు రోజులకి గాని రాదు.

* * *

తెల్లారకట్ట ఐదింటికి చీకట్లు నిండకుండానే సాయిలు రిక్షా మువ్వలు మోగించుకుంటూ ఇంటి ముందుకు వచ్చింది. అప్పటికే మంగమ్మ చీర సింగారించి సంచిలో రెండు కొత్తకోకలు పెట్టుకుని ప్రయాణానికి సిద్ధం అయింది. మగనికి జాగ్రత్తలు చెప్పి రిక్షా ఎక్కింది. రిక్షా సందుమళ్ళగానే మంచంలో లేచి కూర్చున్నాడు ఆదియ్య. వేప పుల్ల నములుతున్నంతసేపూ ఒకటే ఆలోచన. రాములు పొయ్యి వెలిగించాడు. ఎసట్లో బియ్యం పోసి పెరట్లోకి వచ్చి కొక్కెం ఉన్న వెదురు గెడతో మునక్కాయలు తెంపుతున్నాడు.

ఆదియ్య కొడుకును అడిగాడు "ఏం వండుతున్నావురా రాములు?"

"ఎండు సేపలు, ములక్కాడల పులుసు."

"అంతేనా?"

"అంతేనే. ఇద్దరమేగా."

"ఉరే రావులూ... ఇట్రాబిడ్డా."

"ఏందే నాయనా."

"చాన్నాళ్ళుగా నాకో కోరికుందిరా."

"చెప్పు నాయనా."

"ప్రేమగా తండ్రికేసి చూశాడు. రాములుకి తండ్రి అంటే వల్లమాలిన ప్రేమ. కానీ పెళ్ళాం నోరు గెలవలేక తండ్రిని పట్టించుకోడు.

"ఇయ్యాల మన నల్ల కోడిని కోసి కూర వండరా. నాకు మహా కోరికగా ఉంది తినాలని...."

"వామ్మో... నల్ల కోడినే. దాన్ని కోశామంటే నీ కోడలు వచ్చినంక నన్ను సంపుద్దే. దాన్ని అమ్మితే నలభైకి తక్కువ రావు. సంతకి తీస్కపోవాలనే దాన్ని మేపుతోంది. నీ కోడలు."

"వాజమ్మ. ఆ సంగతి నాకు తెలుసురా. అట్ట దానికి భయం పడడానికి నీకు సిగ్గుగా లేదంట్రా."

"ఉందే. కాని దాని నోరు ముందు గెలవగలనా? నువ్వంటే ఆపేచ్చలేకగాదు నాయనా."

"నిజమేనంట్రా."

"నిజమేనే."

"అయితే నాకా కోడి కూర తినాలనుంది. నీ పెండ్లాం నా మాట సాగనియ్యదు. అందుకే నిన్ను అడుగుతున్నా."

"అది కాదే. అదొచ్చి నల్లకోడి ఏదని అడిగితే?"

"పోయింది. ఎవురోపూస లోళ్ళు. ఊళ్ళోకి వచ్చుంటారు. మేతకి పోయిన కోడి తిరిగి రాలేదని చెప్దాం."

"ఇంట్లో నువ్వుండి ఏం సేస్తున్నావని నిన్ను ముక్క సీవాట్లు పెడుతుంది నాయనా."

"పెట్టనీయరా. అది నాకు రోజూ పూజ చేస్తుందా? రోజూ నన్ను తిడతనే ఉంది గదరా. ఇంకోసారి తిడుతుంమది. నా కోరిక అయినా తీరుతుంది గదరా" ఆశగా కొడుకు ముఖంలోకి చూశాడు.

రాములు కాదనలేకపోయాడు. తండ్రి ముసలాడు అయిపొయ్యాడు. రోగంతో మూలుగుతున్నాడు. ఎన్నాళ్ళు బతికేను? చాలాకాలం తరవాత నోరు తెరిచి ఓ కోరిక అడిగాడు. నల్లకోడి కూర. తండ్రికే కాదు రాములికి కూడా నాలిక పీకింది.

లేచి గంప కింద నుంచి నల్లకోడిని తెచ్చాడు.

ఇద్దరూ లోనికి వెళ్ళి గుట్టుచప్పుడు కాకుండా కోడిని కోసి ఈకలు పీకారు. ఆ ఈకలన్నీ జాగ్రత్తగా కాగితంలో పొట్లం కట్టి దూరంగా పెంటకుప్ప దగ్గరికి వెళ్ళి గొయ్యి తీసి పూడ్చి దానిమీద మట్టికప్పి వచ్చాడు రాములు. పెండ్లాం మంగమ్మ ఆవులిస్తే పేగులు లెక్క పెడుతుంది. ఈకలు కూడా కని

## మాసామర్థ్య పోటీలేదు!



అంటున్నాడు హృతిక్‌రోషన్. 'నేనెప్పుడూ అభిషేక్ బచ్చన్‌కు పోటీకాను. అదంతా మీడియా చేస్తున్నపని. మేము రెండవ తరగతి నుంచి కలిసి ఒకే వ్యాన్‌లో స్కూల్‌కెళ్లేవాళ్లం. అప్పటినుంచీ అతనికి పోటీగా ఉందామని పథకంవేశాననడం హాస్యాస్పదం! నేనెప్పుడు అతని శుభం కోరతాను. అతనూ నా శుభం కోరుతాడు. ఈ పోటీ అన్నది జనం బుర్రల్లో ఉంటుందంటే! స్పోర్ట్స్, పాలిటిక్స్‌లాగా సినిమాలు కూడా ప్రజలకు చర్చా విషయాలు కదా! కొందరతన్ని ఇష్టపడితే, మరికొందరు నన్నిష్టపడతారు. అంతమాత్రం చేత అతనికి అవకాశం వచ్చిన చిత్రాన్నినేను కాజేస్తాననడం... ఛీ! వినడానికే బాగాలేదు!" అంటూ బాధపడ్డాడు హృతిక్. సమకాలికుల్లో ఈ విధమైన స్నేహం ఉండటం మంచిదే!



## ఏమై పోతున్నాడు?

రాజశ్రీ ప్రొడక్షన్స్ వారితో సల్మాన్‌ఖాన్‌కు ఉన్న సంబంధాన్ని గురించి అందరూ బాగా చెప్పుకుంటారు. ఎవరి చిత్రాల్లో ఎలా కనబడ్డా, 'మైనే ప్యార్‌కియా'తో రాజశ్రీ వారి బ్యానర్ కిందికొచ్చిన సల్మాన్, వారి చిత్రాల్లో చాలా అందంగా కనబడతాడు. 'లవర్ బాయ్' ఇమేజ్ విపరీతంగా సంపాదించాడు. 'హమ్ ఆప్ కే హై కౌన్' చిత్రంతో కాని ఇటీవల రాజశ్రీవారి చిత్రానికొచ్చాడా ఆలస్యంగా రావడం, తాగివచ్చి డైలాగులు మరిచిపోవడం చేశాట్ట సల్మాన్. ఒకప్పుడు ఎంతో అభిమానం, స్నేహంతో ఉంటూ, చిత్రాల విజయానికి బాసటగా నిలిచిన సల్మాన్ ఇలాగైనందుకు నిర్మాత సూరజ్ బర్‌జాత్యా చాలా బాధపడుతున్నాడు. ఓ మంచి హీరో ఓ పద్ధతీపాడూ లేకుండా చెడ్డపేరు తెచ్చుకుంటున్నాడనే అందరికీ అనిపిస్తుంది. భవిష్యత్తులో రాజశ్రీవారి చిత్రాల్లో సల్మాన్‌ఖాన్‌ను తీసుకోరని చెప్పుకుంటున్నారు సినీజనం. ఇలా చేయడం ఏమైనా బాగుందా సల్మాన్?

## వ్యక్తిగతమంటె వ్యక్తిగతమే!

"నేను ఓ ప్రయివేట్ వ్యక్తిని. అంటె



నా సొంత విషయాలను బయటికి చెప్పటానికి ఎంత మాత్రమూ ఇష్టపడను. సినీరంగానికి చెందని వారే నా మిత్రులైవుంటారు. ఓ సారి విషయాన్ని బయటికి చెప్పేస్తే అది వ్యక్తిగతవిషయమెలా అవుతుంది? నా జీవితంలోని అమ్మాయిలను గురించి చెప్పమని చాలా మంది నన్ను ఒత్తిడి చేస్తుంటారు. నేను గాఢంగా ప్రేమిస్తున్న వ్యక్తిని గురించి నేనెందుకు చెప్పాలి? అది నా సొంత విషయం కనుకనే మాట్లాడను. కాని ఇప్పుడు నా మీద పడుతున్న నిందలకైనా సమాధానం చెప్పాలనిపిస్తూంది. నా 'కాసనోవా ఇమేజ్' మీడియా సృష్టే! శిల్పను నేను గాఢంగా ప్రేమిస్తున్నాను. కాని ప్రస్తుతం నాకు కెరీరే ముఖ్యం, పెళ్లి కాదు!" అంటున్నాడు అక్షయ్‌కుమార్. బావుందండీ, చెప్పనంటూనే చెప్పటం!

---

## స్నేహమంటే అదీ!

సినీరంగంలో స్నేహమంటే స్వార్థమే! చిత్రాల్లోకి రాకముందు నుంచే పూజాబత్రా,



సుస్మితాసేన్ మంచి స్నేహితురాళ్లు. 1990లో మిస్సిండియా పోటీల్లో ఇద్దరూ వున్నారు. విశ్వసుందరి అయి దేశాలు తిరిగి వచ్చిన తరువాత కూడా సుస్మిత గమనించిందేమిటంటే, పూజ హిపోక్రసీ లేకుండా మునుపటిలాగే వుండటం తనకు చాలా ఆనందం కలిగించిందట. తన స్నేహితురాలైన పూజ గురించి సుస్మిత ఏమంటూందో తెలుసా? "నాకు బాధ కలిగినప్పుడు వెంటనే పూజ ఇంటికి వెళతాను. వాళ్ల డాబా మీద ఇద్దరం కబుర్లు చెప్పుకుంటాము. కష్టసుఖాలు కలబోసుకుంటాము. మమ్మల్ని అర్థం చేసుకునే రెండో వ్యక్తి వుందని ఇద్దరం అనుకుంటుంటాము. నాకేదైనా సలహా కావాలంటే— వ్యక్తిగతం, వృత్తిపరం—పూజకు కబురు చేస్తాను. చక్కని ప్రాక్టికల్ సలహాలిస్తుంది. నా మనస్సు ఆమెకు బాగా తెలుసు" అని. పరిశ్రమలో ఇంకే ఇద్దరు మిత్రులైనా ఇలా చెప్పగలిగారా? సృష్టిలో తీయనిది స్నేహమే మరి!

---

పించకుండా చేస్తే నిజంగానే ఎవ్వరో పూసలాళ్ళు ఎత్తుకుపోయారు అనుకుంటుంది.

ఆ తరువాత రాములు కోడి కూర వండాడు జాగ్రత్తగా శ్రద్ధగా. ఆదియ్యా మసాలా నూరి ఇచ్చాడు.

కూర ఉడుకుతుంటేనే ఘుమఘుమలాడిపోయింది. ఆ మసాలా వాసనకే ఆదియ్యా కడుపు నిండిపోయినట్లయింది.

కూర ఉడికాక తండ్రి కొడుకు ఎదురెదురుగా కూర్చుని వేడి వేడి అన్నంలో కూర కలుపుకుని రుచులు చెప్పుకుంటూ తినడం మొదలుపెట్టాడు.

ఆదియ్యా అబగా ముద్ద మీద ముద్ద తింటున్నాడు. చట్టి లోంచి మళ్ళీ కూర వడ్డించుకున్నాడు. అన్నం వడ్డించుకున్నాడు. వేలితో కూర నాకుతున్నాడు.

కానీ రాములు మాత్రం తండ్రినే చూస్తున్నాడు. కంచంలో వడ్డించుకున్న కూర సగం తీసి తిరిగి చట్టిలో వేశాడు. రెండు ముద్దలు కోడి కూరతో తిని మిగతా అన్నం అంతా చేపల పులుసుతో తినడం మొదలెట్టాడు.

"ఎట్లుందిరా అబ్బాయ్ కూర" అన్నాడు ఆదియ్యా సంబరంగా ముద్ద మీద ముద్ద తింటూ, మళ్ళీ గరిటతో కూర వడ్డించుకుంటూ."

"నీ కెట్టా ఉంది నాయనా" అన్నాడు రాములు.

"నా కా సొరగం కనిపిస్తందిరా" అన్నాడు అరకన్నులు మూసి నోరు చప్పరిస్తూ.

"నా క్కాడా ..." అనబోయి—

"నాకా కోడికూర ఓ మాదిరిగా అనిపిస్తోంది నాయనా. ఇంకా బాగా ఉడకలే. మసాలా పాలు కూడా సరిపోలేదనిపిస్తోంది. కూర సరిగా కుదరలేదే" అన్నాడు చట్ట తండ్రి ముందుకి జరుపుతూ.

"అదేందిరా అబ్బాయ్... ఇంత రుసిగా కూరుంటే మీ అమ్మ వండినంత రుసిగా వండావురా. మసాలా కూడా సరిగ్గా సరిపోయింది" అన్నాడు లొట్టలేస్తూ.

"ఏమోనే. నాకేం బాగాలేదు" అంటూ రెండు ముద్దలు కోడికూరతో తిని మిగతా అన్నం అంతా పులుసుతో తిని లేచాడు రాములు.

"నీకు నీ పెళ్ళాం సేతి వంటే రుసిరా. ఇది మీ అమ్మ సేతి వంటలా ఉంది. అందుకే నీకు రుసి లేకుండా అయ్యింది. అమ్మ పేమని, నాయన్ని కూడా నువ్వు మరిసిపొయ్యావురా" అన్నాడు సణుగుతూ.

ఆదియ్యాకి మాత్రం చాలా బాగుంది కోడి కూర. మనసు తీరింది. మరి తిని ఎన్నాళ్ళయ్యిందో —కోడలు మంగమ్మ ఎప్పుడోగాని వండదు. కోళ్ళని పెంచి సంతలో అమ్మి సొమ్ము చేస్తుంది. ఎప్పుడన్నా వండినా మగనికి పెడుతుంది. కానీ మావ ఆదియ్యాకి పెట్టదు. "నీకు అరగదు" అంటూ మాడుస్తుంది. అందుకే ఆదియ్యా చట్టి ముందుకి లాక్కుని మళ్ళీ మళ్ళీ ఎడ్డించుకుని తింటున్నాడు. తిండి పూర్తి అయ్యాక సొరగం బెత్తెడు దూరంలో కనిపించింది.

రాములు కంచాలు ఎత్తికడిగి మిగిలిన కూర చట్టి పొయ్యి మీద పెట్టాడు.

"నాయనా రేత్తిరికి నీకు సరిపడకూర, నాకు సరిపడ పులుసు ఉంది. నే వచ్చినంక అన్నం వండుతా" అంటూ పార. పలుగు భుజానికి ఎత్తుకుని పొలం బయలుదేరాడు.

"నల్లకోడి పోయిందంటే నీ కోడలు నమ్ముతుందా?" అన్నాడు అనుమానంగా రాములు.

"నమ్మకుంటే గంగలో దూకనియ్యి. కాస్సేపు అరుస్తుంది. ఊరుకుంటుంది. అది అరవంది ఎప్పుడురా" అన్నాడు ఆదియ్యా.

"అంతేలే" అంటూ రాములు పొలం వెళ్ళిపొయ్యాడు.

"బ్రేవ్" మని తేనుస్తూ మళ్ళీ ఆ కోడికూర రుచి జ్ఞాపకం చేసుకుంటూ చుట్ట తీసి వెలిగించి గుప్పు గుప్పు మని పొగ వదులుతూ మంచంలో వాలి కళ్ళు మూసుకున్నాడు ఆదియ్యా. పెళ్ళయిన రోజుల్లో బార్యతో కలిసి విందు ఆరగించిన రోజులు జ్ఞాపకం వస్తున్నాయి. ఆదియ్యా బోసి నోటి మీదికి మాటిమాటికీ చిరునవ్వు కదులుతోంది. పొలం గట్టున నడుస్తున్న రాములుకి తండ్రి పొంగన్యం జ్ఞాపకం వచ్చి ఎంతో తృప్తి అనిపిస్తోంది.

కోడలు పెత్తనం వచ్చాక ఆదియ్యాకి సుఖం పోయింది. ఆ సంగతి రాములుకి తెలుసు. కడుపు నిండా తిండే కాదు. మనసుకి సంతోషం మరిచిపోయాడు ఆదియ్యా. మంగమ్మ గంప గయ్యాళి. అందుకే తండ్రిని మరిచిపోయాడు రాములు. జ్ఞప్తికి పెట్టుకుని చేసేది లేదు. మంగమ్మ ఇల్లు తగులబెట్టి నంత చేస్తుంది. అందుకే తండ్రి కోడి కూర అడిగితే కాదనలేక పోయాడు.

"నిజంగా కోడి కూర చాలా బాగా కుదిరింది. కానీ తాను కూడా తింటే నాయనకు రాత్రికి మిగలదు. అందుకే బాగా కుదరలేదని అబద్ధం చెప్పాడు. తను అడిగితే మంగమ్మ వండి పెడుతుంది. వండినా మావకి మాత్రం పెట్టదు. అందుకే తను వండి నాయనకి పెట్టాడు. తను కొడుకుగా ధరమం తీర్చాడు".

రాములుకి తృప్తిగా అనిపించింది.

తండ్రి కోరిక తీర్చగలిగినందుకు సంతోషంగా ఉంది.

"ఇగ నుంచి మంగమ్మ పుట్టింటికెళ్ళినప్పుడల్లా నాయన కోరిక అడిగి తీర్చాలి. రేత్తిరికి తొందరగా ఇంటకెళ్ళి వేడిగా అన్నం వండి కూరతో నాయనకి మళ్ళీ తినిపించాలి" అనుకుంటూ పొలంలోకి దిగి పారతో కాలువ తవ్వి పొలానికి నీళ్ళు పంపసాగాడు.

"రాములు ! నీ పేరుకి తగినట్టు ప్రవర్తించావు" అన్నట్టు బోదెలో నీళ్ళు ఆనందంగా పొలంలోకి దుంకసాగింది.

●